


# జల్ జీవన్ మిషన్ స్కీం పర్యవేక్షణ పట్ల శ్రద్ధ వహించాలి

- దిశ సమావేశాలు రెగ్యులర్ గా నిర్వహించాలి
- జల్ జీవన్ మిషన్ పై తెలంగాణ, ఝార్ఖండ్, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన కేంద్ర జల్ జీవన్ మిషన్ అదనపు కార్యదర్శి కమల్ కిషోర్ సోన్

2 లో...

**కేంద్ర జల్ జీవన్ మిషన్ అదనపు కార్యదర్శి కమల్ కిషోర్ సోన్**




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఖమ్మం

శుక్రవారం | 8 | ఆగస్టు | 2025 ◆ పేజీలు : 5




# జిల్లాను పర్యాటకంలో... ఉన్నతంగా తీర్చిదిద్దాలి...

- రోప్ వే ఏర్పాటుతో ఖమ్మం ఖిల్లాకు పూర్వ వైభవం
- ఖమ్మం ఖిల్లా, జాఫర్ బావి, నేలకొండపల్లి బౌద్ధ స్తూపాన్ని క్షేత్ర స్థాయిలో సందర్శించి పర్యాటక అభివృద్ధి పనుల పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక ఖమ్మం జిల్లాను పర్యాటకంలో ఉన్నతంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం ఖమ్మం ఖిల్లా,జాఫర్ బావి నేలకొండపల్లి లోని బౌద్ధ స్థూపాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి చేపట్టాల్సిన పర్యాటక పనులను గురించి పరిశీలన చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ

ఖమ్మం ఖిల్లా మంచి పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. రూ.29కోట్ల వ్యయంతో చేపడుతున్న

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం ఖిల్లా రోప్ వే నిర్మాణానికి చర్యలు వేగవంతం చేయాలన్నారు. ఇట్టి నిధులలో రూ.15 కోట్లు ఖమ్మం నగరపాలక సంస్థ, రూ. 14 కోట్లు టిజియుఐడిసి సమకూర్చుతున్నట్లు తెలిపారు. రోప్ వే నిర్మాణానికి స్థల సేకరణ పూర్తి చేసినట్లు, వారం రోజుల్లో పనులు ప్రారంభించాలని కలెక్టర్ అన్నారు. కలకత్తా కు చెందిన కన్వేయర్ అండ్ రోప్ వే సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్మాణ పనులు చేయనున్నట్లు తెలిపారు.జాఫర్ బావి, ఖిల్లా అభివృద్ధితో ఖమ్మం పర్యాటక ప్రాంతంగా మారుతుందని అన్నారు.తలపెట్టిన పునరుద్ధరణ పనులు, సుందరీకరణ చేసే ప్రాంతా ల తో పర్యాటకులకు ఆహ్లాదకరమైన వాతావరణం లభిస్తుందని తెలిపారు. నేలకొండపల్లి బౌద్ధ స్తూపాన్ని మంత్రివర్యుల ఆదేశాల మేరకు అంతర్జాతీయ ప్రమాణాలతో గొప్ప పర్యాటక క్షేత్రంగా

మిగతా 2 లో...



# వంద గిరిజన బహుళార్థ సాధక మార్కెటింగ్ కేంద్రాలతో ఎలాంటి ప్రయోజనం చేకూరుతుంది

- తెలంగాణలో ఈ కేంద్రాలు దీర్ఘకాలింగా పని చేసేందుకు తీసుకుంటున్న చర్యలు ఏంటి
- లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి
- లిఖితపూర్వక సమాధానమిచ్చిన కేంద్ర మంత్రి దుర్గాదాస్ ఉయికె

2 లో...

# విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించండి... డాక్టర్ మట్టా.

- కస్తూర్బా గాంధీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ... మట్టా



**సత్తుపల్లి ఆర్. సి ఆగస్టు07 (ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండల పరిధిలోని ఉప్పలచలక గ్రామంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, కళాశాలను రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారం మెనూ ప్రకారం అందిస్తు న్నారా లేదా, నాణ్యమైన ఆహారం అందిస్తున్నారా లేదా

మిగతా 2 లో...

# చేనేత రంగం బలోపేతానికి ప్రభుత్వం కృషి

**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** స్థానిక చేనేత రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి తెలిపారు.జాతీయ చేనేత దినోత్సవం పురస్క రించుకొని కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన వేడుకలలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ చేనేత కార్మికులు ఉన్న ప్రాంతంలో తాను చిన్న తనం ఉండడం జరిగిందని, మగ్గం వేయాలంటే చాలా

మిగతా 2 లో...

## విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించండి... డాక్టర్ మట్టా.



(మొదటి పేజీ తరువాయి...)

కూరగాయలను వంటలను స్వయంగా పరిశీలించి, వంటశాల శుభ్రంగా ఉందా లేదా అని చూసి, ఉపాధ్యాయుల రోజు వారి హాజరు పట్టికను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మంచి ఆహారం అందించాలని, మెనూ ప్రకారం అందించాలని ఎట్టి పరిస్థితుల్లోనూ లోటు చేయవద్దని, ఏమైనా తేడాలు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి పిల్లల భవిష్యత్తుకు ఎంతగానో ఉపయోగపడుతున్నారని, పిల్లలకి అన్ని విధాల సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నారని విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోండి భవిష్యత్తు స్థిరపరచు కోవాలని వారికి సూచించారు. ప్రతి ఒక్కరి దగ్గరకు వెళ్లి ఏమైనా లోటు వుందా, ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంటున్నాయి అని క్షుణ్ణంగా తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.

## వంద గిరిజన బహుళార్థ సాధక మార్కెటింగ్ కేంద్రాలతో ఎలాంటి ప్రయోజనం చేకూరుతుంది

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక నూతనంగా 100 గిరిజన బహుళార్థ సాధక మార్కెటింగ్ కేంద్రాల స్థాపన ద్వారా గిరిజన వర్గాలకు ఆర్థికంగా ప్రయోజనం చేకూర్చేందుకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి గురువారం లోక్ సభలో ప్రశ్నించారు. తెలంగాణలో ఈ కేంద్రాలు దీర్ఘకాలికంగా పనిచేసేందుకు అనుసరిస్తున్న ప్రణాళిక ఏంటని అడిగారు. దీనికి కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ సహాయ మంత్రి దుర్గాదాస్ ఊయికె లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.గిరిజన వర్గాల సామాజిక,ఆర్థిక అభివృద్ధి కోసం గిరిజన బహుళార్థ సాధక మార్కెటింగ్ కేంద్రా( టిఎంఎంసీ )లు ఆచరణలోకి తెచ్చినట్లు కేంద్ర సహాయ మంత్రి తెలిపారు.గిరిజనుల ఉత్పత్తుల విక్రయానికి..మంచి మార్కెటింగ్ కేంద్రంగా ఉండాలని యోచిస్తున్నట్లు తెలిపారు. పంట కోత తర్వాత ఉత్పత్తి నష్టాలను తగ్గించడం, స్థానికంగా లభించే ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహించడం, గిరిజన ఉత్పత్తిదారులకు సమిష్టి మార్కెటింగ్, రైతుల మధ్య మంచి సంబంధాలను ప్రోత్సహిస్తూ నూతన అవకాశాలను కల్పించడం లక్ష్యమని తెలిపారు.మార్కెట్ లింకేజీల ఏర్పాటు ద్వారా తెలంగాణతో సహా ఇలా ముందుకు గిరిజన ఉత్పత్తులకు మెరుగైన ధరలు లభించేలా చూస్తామని కేంద్ర సహాయ మంత్రి తెలిపారు.తెలంగాణతో సహా అన్ని రాష్ట్రాల్లో అక్కడి ప్రభుత్వాల సహకారం తీసుకుంటూ దీర్ఘకాలికంగా ప్రభావవంతంగా పనిచేసేలా ప్రణాళికతో గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ముందుకు వెళుతున్నట్లు వివరించారు.

## పాలకుర్తి మృతికి మట్టా నివాళి.



**సత్తుపల్లి ఆగస్టు 07 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని కిష్టారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పాలకుర్తి నాగేశ్వరరావు ఇటీవల ద్విచక్ర వాహనం తో యాక్సిడెంట్ అయింది. చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినాడు. అతని మరణ వార్త తెలుసుకున్న రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ వారి స్వగృహానికి వెళ్లి ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. మంచి నాయకుడిని కోల్పోయానని, అన్నివిధాలా పార్టీ కి అండగా ఉండే వాడని,సంతాపం వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో నరుకుల్ల అప్పారావు, పానెం ఈశ్వర్,కాంగ్రెస్ నాయకులు,గ్రామస్తులు ఉన్నారు.

# జిల్లాను పర్యాటకంలో ఉన్నతంగా తీర్చిదిద్దాలి





(మొదటి పేజీ తరువాయి...)

తీర్చిదిద్దనున్నట్లు కలెక్టర్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్,బుద్ధవనం ప్రాజెక్ట్ ప్రత్యేక అధికారి మల్లెపల్లి లక్ష్మయ్యతో కలిసి బౌద్ధస్తూపాన్ని సందర్శించారు. చేపట్టిన పనులు, చేపట్టాల్సిన పనుల విషయమై క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు. ఇప్పటికే రూ. 2.5 కోట్ల నిధులు మంజూర య్యాయన్నారు.పర్యాటకుల బసకు విడిది కేంద్రం నిర్మాణం చేసినట్లు తెలిపారు.మ్యూజియం, బౌద్ధ మెడిటేషన్ హాల్, బుద్ధుని జీవిత చరిత్ర తెలిపే శిల్పాలు, మంచి ప్రవేశ ద్వారం డిజైన్ చేయాలన్నారు.మౌలిక వసతుల కల్పన చేయాలన్నారు.రెస్టారెంట్, కన్వెన్షన్ సెంటర్, థీమ్ పార్క్, బాలసముద్రం చెరువులో బోటింగ్ ఏర్పాటుకు ప్రణాళిక చేయాలన్నారు. బౌద్ధ స్థూపానికి బాల సముద్రం చెరువును అనుసంధానం చేసి, అభివృద్ధి చేస్తే ఎక్కువ మంది పర్యాటకులను ఆకర్షించవచ్చన్నారు. ప్రతి కట్టడం బౌద్ధ శైలిని పోలి ఉండేలా చూడాలన్నారు.బౌద్ధస్థూపం వద్ద ఉన్న స్థలంలో గ్రీనరీతో పాటు,ఎక్కడెక్కడ ఎటువంటి నిర్మాణం చేపట్టాలో మ్యాపు సిద్ధం చేయాలన్నారు. నిర్వహణ,పరిశుభ్రత, రక్షణ చర్యలకు ప్రణాళిక చేయాలన్నారు. హెరిటేజ్ కన్సల్టెంట్ ని సంప్రదించి,బుద్ధవనానికి దీటుగా బౌద్ధస్థూపాన్ని అభివృద్ధి చేయాలన్నారు.కలెక్టర్ పర్యటన సందర్భంగా ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, జిల్లా పర్యాటక అభివృద్ధి అధికారి సుమన్ చక్రవర్తి,ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు,నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, పర్యాటక శాఖ డిఇ రామకృష్ణ, ఎన్ఎస్ఎస్ అసోసియేట్ చీఫ్ కన్సల్టెంట్ వెంకటేష్, అధికారులు,తదితరులు ఉన్నారు.

## జల్ జీవన్ మిషన్ స్కీం పర్యవేక్షణ పట్ల శ్రద్ధ వహించాలి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక జల్ జీవన్ మిషన్ పథకం క్రింద సృష్టించిన మౌళిక వసతుల కల్పన పనుల పురోగతి నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కేంద్ర జల్ జీవన్ మిషన్ అదనపు కార్యదర్శి కమల్ కిషోర్ సోన్ అన్నారు.జల్ జీవన్ మిషన్ పై తెలంగాణ, ఝార్ఖండ్, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల కలెక్టర్లతో గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేంద్ర జల్ జీవన్ మిషన్ అదనపు కార్యదర్శి కమల్ కిషోర్ సోన్ మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్, స్వచ్ఛ భారత్ మిషన్ పథకాలను పర్యవేక్షించేందుకు డాష్ బోర్డు ఏర్పాటు చేయడం జరిగిందని, దీనికి సంబంధించిన లాగిన్ వివరాలను జిల్లా కలెక్టర్లు తీసుకుని వారి పరిధిలోని పనులను పకడ్బందీగా పర్యవేక్షించాలని అన్నారు. దిశ సమావేశాలు రెగ్యులర్ గా నిర్వహించి జల్ జీవన్ మిషన్,స్వచ్ఛ భారత్ మిషన్ పై సమీక్షలు నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశాల మినెట్స్ కాపీలను ఆన్ లైన్ పోర్టల్ లో నమోదు చేయాలని అన్నారు. త్రాగునీటి సరఫరా సోర్స్ బలోపేతం, సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలకు త్రాగు నీటి సరఫరా వివరాలను అప్ డేట్ చేయాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కలెక్టర్, జెడ్పీ సీఈఓ, ఈఈ మిషన్ భగీరథ లాగిన్ క్రియేట్ చేయడం జరిగిందని, గతి శక్తి క్రింద 2,571 కి.మీ. పనులు పూర్తి చేశామని అన్నారు. దిశ సమావేశాలు రెగ్యులర్ గా జరుగుతున్నాయని అన్నారు. త్రాగు నీటి బల్క్ సరఫరా పనులు పూర్తి అయ్యాయని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలు,పాఠశాలలో త్రాగు నీటి సరఫరా పనులు కాకపోతే కొత్తగా మంజూరు చేసేందుకు అవకాశం పరిశీలించాలని అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు,ఆదర్శ పాఠశాలలో, అంగన్వాడీ కేంద్రాల్లో త్రాగునీటికి సంబంధించి ఎటువంటి పెండింగ్ పనులు ఉన్నా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు.ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఎస్ఇ శేఖర్ రెడ్డి, ఇఇ పుష్పలత, వాణిశ్రీ, అధికారులు పాల్గొన్నారు.

## చేనేత రంగం బలోపేతానికి ప్రభుత్వం కృషి

(మొదటి పేజీ తరువాయి...)

ఓపిక ఉండాలని అన్నారు. రాష్ట్రంలో గద్వాల, నారాయణ పేట, సిరిసిల్ల వంటి ప్రాంతాల్లో మంచి నైపుణ్యత కలిగిన చేనేత కార్మికులు ఉన్నారని, సిరిసిల్ల ప్రాంతంలో అగ్గిపెట్టలో పట్టే చీర తయారు చేసే నాణ్యత గల చేనేత కార్మికులు కూడా ఉన్నారని అన్నారు. మన ముందుతరాలకు కూడా చేనేత వృత్తి పట్ల ఆకర్షితులయ్యేలా చూడాలని,మారుతున్న కాలాన్ని బట్టి సాంకేతికతను అంది పుచ్చుకోవాలని అన్నారు.చేనేత రంగాన్ని బలోపేతం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు. చేనేత రంగం కార్మికులకు సహాయం చేసేందుకు ప్రభుత్వం తెలంగాణ నేతన్న పొదుపు పథకం, తెలంగాణ నేతన్న భద్రత పథకం, తెలంగాణ నేతన్న భరోసా పథకం, తెలంగాణ నేతన్న రుణమాఫీ పథకం వంటి వివిధ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. చేనేత రంగం చెందిన వారికి శిక్షణ అందించి మరింత మెరుగైన ఆదాయం సంపాదించుకునేలా ప్రోత్సహిస్తున్నామని అన్నారు.ప్రపంచ వ్యాప్తంగా చేనేత రంగం ఉందని, ఇది ఒక రకమైన కళ అని అన్నారు. చేనేత చీరలకు మంచి డిమాండ్ ఉంటుందని అన్నారు.ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను వినియోగించుకుంటూ చేనేత కార్మికులు ఆర్థికంగా ఎదగాలని అదనపు కలెక్టర్ సూచించారు.అనంతరం చేనేత కార్మికులకు,నేతన్నలను, చేనేత దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులను అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి శాలువాలతో సత్కరించి,మెమోంటోలు అందజేశారు.ఈ సమావేశంలో చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు యం .విజయలక్ష్మి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలలో భాగంగా అన్నప్రాసన కార్యక్రమం

- **తల్లిపాలు అమృతంతో సమానం సిడిపిఓ కవిత**



**తిరుమ లాయ పాలెం, ఆగస్టు 7, ప్రజా జ్యోతి:** తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని అంగన్వాడి మొదటి సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు తిరుమలాయపాలెం ప్రాజెక్టు సిడిపిఓ కవిత ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ ముర్రుపాలు అమృతంతో సమానమని, పుట్టిన వెంటనే శిశువుకు ముర్రుపాలు తాగించడం వలన శిశువుకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, ప్రతి గర్భిణి ప్రసవం పొందిన వెంటనే ముర్రు పాల విషయంలో అశ్రద్ధ వహించవద్దని, ముర్రుపాలె శిశువుకి మొదటి టీకా అని తెలియజేశారు. ప్రతి అంగన్వాడీ టీచర్ బాధ్యతగా ముర్రుపాల ప్రాముఖ్యతను గర్భిణీ స్త్రీలకు ముందుగానే వివరించాలని తెలియజేశారు. ప్రతి అంగనవాడి కేంద్రంలో మునగాకు పొడిని సిద్ధం చేసి ఉంచారని, అది తినడం వలన గర్భిణీకి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని, ప్రతి ఒక్క గర్భిణీ క్రమం తప్పకుండా అంగన్వాడి సెంటర్లలో మునగాకు పొడిని ఆహారంలో భాగంగా రోజు తినాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం ప్రాజెక్టు సిడిపిఓ కవిత, సూపర్వైజర్ సావిత్రి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, టీచర్స్ వాణి, సుభాషిని, లక్ష్మి, వీరబాబు, ఏఎన్ఎం నాగలక్ష్మి అంగన్వాడీ టీచర్స్ గీత, స్వరూప, ఆశా వర్కర్లు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 15 నాటికి రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల పరిష్కారానికి కృషి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- సాదా బైనామా దరఖాస్తులకు నోటీసులు జారీ చేయాలి
- ప్రతి మండలంలో 10 శాతం దరఖాస్తులను ర్యాండంగా చెక్ చేస్తాం
- కలెక్టరేట్ నుంచి రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల పరిష్కారంపై మండల తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన కలెక్టర్






**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
స్థానిక ఆగస్టు 15 నాటికి రెవెన్యూ సదస్సుల క్రింద వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డితో కలిసి గురువారం రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తహసీల్దార్లు, సంబంధిత రెవెన్యూ అధికారులతో సమీక్షించారు.రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల ప్రస్తుత స్థితిగతులు, ఎన్ని దరఖాస్తుల పరిశీలన జరిగింది, ఆగస్టు 15 నాటికి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యల గురించి మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో ప్రజల నుంచి 75 వేల దరఖాస్తులు వచ్చాయని,వీటిలో సాదా బైనామా కు సంబంధించి ఉన్న 49 వేల దరఖాస్తులకు వెంటనే నోటీసులు జారీ చేయాలని అన్నారు.సాదా బైనామా మినహాయించి పెండింగ్ ఉన్న దరఖాస్తులను మండలాల వారీగా ప్రస్తుత స్థితిగతులపై నివేదిక అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి దరఖాస్తు సంబంధించి నోటిసుల జారీ పూర్తి చేయాలని, రోజూ మండల స్థాయిలో కొన్ని దరఖాస్తుల పరిష్కారం పూర్తి చేయడం లక్ష్యంగా పెట్టుకోవాలని, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆగస్టు 15 నాటికి రెవెన్యూ సదస్సు దరఖాస్తుల పరిష్కారం చేయడంలో మంచి పురోగతి సాధించాలని అన్నారు.భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను తిరస్కరించే నేపథ్యంలో దానికి గల కారణాలను స్పష్టంగా తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. దరఖాస్తులను వేగంగా పరిష్కారం చేయాలనే ఉద్దేశంతో ఎక్కడా తప్పులు జరగడానికి వీలు లేదని అన్నారు. ప్రతి మండలంలో 10 శాతం దరఖాస్తులను జిల్లా స్థాయిలో ర్యాండమ్ గా చెక్ చేయడం జరుగుతుందని, భూ భారతి చట్టం నిబంధనలు పాటించని పక్షంలో చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు.భూ భారతి దరఖాస్తులు పరిష్కారం అయ్యే వరకు రెవెన్యూ సిబ్బంది సెలవులు తీసుకోరాదని,ప్రతిరోజు రెవెన్యూ సదస్సులు దరఖాస్తుల పరిష్కారంలో పురోగతి ఉండాలని, ఈ వివరాలు రోజు నోటిపై చేసిన నమునాలో రిపోర్ట్ చేయాలని అన్నారు.డివిజన్ పరిధిలో వెనకబడిన మండలాలపై రెవెన్యూ డివిజన్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రతి రోజు మండల తహసిల్దార్ లతో సమీక్షించుకుంటూ రెవెన్యూ సదస్సు దరఖాస్తుల పరిష్కారంలో పురోగతి ఉండేలా చూడాలని అన్నారు.సాదా బైనామా దరఖాస్తులలో ముందు నోటీసులు జారీ చేయాలని, అనంతరం నిబంధనల ప్రకారం భూ భారతి చట్టం, సాదా బైనామా గైడ్ లైన్స్ ప్రకారం అర్హత ఉన్న దరఖాస్తులు పక్కన పెట్టుకోవాలని, హై కోర్టు నుంచి ఉత్తర్వులు వచ్చిన తర్వాత ప్రభుత్వ ఆదేశాల మేరకు సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారానికి ఆస్కారం ఉంటుందని అన్నారు.అంతకుముందు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పై అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి తహసీల్దార్లతో సమీక్షిస్తూ స్థానిక ఎమ్మెల్యే,మంత్రులు, డిప్యూటీ సీఎం ల సమయం తీసుకొని పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీకి చర్యలు తీసుకోవాలని అన్నారు. లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ర్యాండమైజేషన్ పద్ధతిలో కేటాయింపు చేయాలని అన్నారు.వివిధ దశలలో పురోగతిలో ఉన్న 655 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఏన్కూరు లో 40 ఇండ్లను లబ్ధిదారులు ఆక్రమించారని, దీనిపై నివేదిక అందించాలని తహసిల్దార్ ను అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఇండిపెండెంట్ గా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు ఇందిరమ్మ ఇండ్ల తరహాలో లబ్ధిదారుల ద్వారా పూర్తి చేయాలని, ఆసక్తి అర్హత గల లబ్ధిదారులను వారం రోజులలో ఎంపిక చేయాలని ఆదేశించారు.ఈ వీడియో సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్,ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు,జిల్లాలోని తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కూసంపూడి జన్మదిన వేడుకలు



**సత్తుపల్లి ఆగస్టు07(ప్రజా జ్యోతి).** మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కూసంపూడి మహేష్ జన్మదిన వేడుకలను పట్టణంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ నాయకులు మాజీ కౌన్సిలర్లు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, పర్వతనేని వేణు, అమరవారపు కృష్ణారావు, మల్లూరి అంకమ్మ రాజు, ఆయుబ్ పాషా, బెల్లంకొండ మధు, గాదె నరసింహారెడ్డి,పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

## కళ్యాణపు శ్రీనుకు నివాళులర్పించిన అడపా అనిల్ చౌదరి



**తల్లాడ, ఆగస్టు 7 ( ప్రజా జ్యోతి న్యూస్ ):** తల్లాడ మండలంలోని నూతనకల్లు గ్రామానికి చెందిన కళ్యాణం శ్రీను ఇటీవల మృతి చెందారు గురువారం ఆయన దర్శన కర్మ గ్రామంలో నిర్వహించారు కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకులు యువనేత కడప అనిల్ చౌదరి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల నుంచి నివాళులు అర్పించారు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాప సానుభూతి ప్రకటించారు అనంతరం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ హాజరైన కార్యక్రమంలో అనిల్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు గణేషుల రవి, కళ్యాణపు వెంకటయ్య, కళ్యాణపు క్రిష్ణయ్య, గోగుల వేంకటయ్య, వీరబాబు, కొమ్మన బోయిన ప్రసాద్, శ్రీకాంత్ బుసనం. కిన్నెరా శ్రీను. రాములు పాల్గొన్నారు.

## గేటు కారేపల్లిలో ఘనంగా వన మహోత్సవ కార్యక్రమం



**కారేపల్లి, ఆగస్టు 8, ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా గురువారం సింగరేణి మండల పరిధిలోని గేట్ కారేపల్లి గ్రామంలో వన మహోత్సవ కార్యక్రమం గేట్ కారేపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి కె. అనూష ఆధ్వర్యంలో రేగుల గూడెం గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు,దుబ్బదండ కార్యదర్శి రఘు, కమలాపురం కార్యదర్శి పార్వతిలు సంయుక్తంగా ఈ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గేటు కారేపల్లి గ్రామ పరిధిలోని సింగరేణి నుంచి గేటు కారేపల్లి గ్రామం వరకు వచ్చు ప్రధాన రహదారి వెంట చెత్తాచెదారంతొలగించి శుభ్రం చేయించి మొక్కల కొరకు గుంతలు తీశారు. ఈ సందర్భంగా సెక్రటరీలు మాట్లాడుతూ మొక్కే జీవకోటికి ప్రాణధారమని, మొక్క లేనిది జీవి మనుగడ లేదని, మానవ మనుగడ కొరకు ప్రతి ఒక్కరూ మొక్కలు పెట్టి పెంచి పోషించాలని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈజిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ ఈసం భద్రం, గణేష్, నంద, టెక్నికల్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీల సిబ్బంది, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాలస్తీనా పై ఇజ్రాయెల్ దాడులను ఖండిస్తూ సంఘీభావ ర్యాలీ





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** గురువారం పాలస్తీనా సంఘీభావ కమిటీ పిలుపు మేరకు ఖమ్మం పట్టణంలో ఇజ్రాయెల్ గాజాలో చేస్తున్న జాతి హనన చర్యలకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ వేలాది మందితో జరిగింది.ప్రైవేట్ స్కూళ్ళు, కాలేజీల పిలుపు మేరకు వేలాది మంది విద్యార్థులు ఈ ర్యాలీలో పాల్గొన్నా సిపిఐ,సిపిఎం, మాస్ లైన్, న్యూ డెమోక్రసీ,కాంగ్రెస్, బి.ఆర్.ఎస్ పార్టీలకు చెందిన నాయకులు,కార్యకర్తలు ప్రదర్శనలో అగ్రభాగాన నడిచారు.వివిధ మైనారిటీ సంస్థలకు చెందిన మహిళలు, యువకులు జాతీయ జెండాలు, పాలస్తీనా జెండాలతో సంఘీభావం ప్రదర్శిస్తూ సేవ్ గాజా అనే నినాదంతో హోరెత్తించారు.వివిధ ప్రజాసంఘాలు, విద్యార్థి,యువజన సంఘాలు పెద్ద ఎత్తున ఇజ్రాయెల్ యుద్ధోన్మాదాన్ని ఖండిస్తూ ర్యాలీలో నడిచారు.మార్చ్ ఫర్ హ్యూమానిటీ పేరుతో గాజాలో పాలస్తీనా జాతి హననానికి ఇజ్రాయెల్ చేస్తున్న దుశ్చర్యలను ఖండించారు.నెతన్యాహుని యునైటెడ్ నేషన్స్ యుద్ధ నేరస్తునిగా ప్రకటించిందనీ,ఇజ్రాయెల్ సైన్యాలు గాజాలో మానవతా సాయాన్ని కూడా అందకుండా చేస్తుందనీ,ఆహార పదార్థాలు, మందులు అందకుండా చేసి ఆకలి చావులకు గురిచేస్తుందనీ వివరించారు.ఆసుపత్రులు, స్కూళ్ళు నివాస స్థలాలపై బాంబులు కురిపించి వందలాది మంది డాక్టర్లను, వేలాది మంది పసిపిల్లలను చంపిన ఇజ్రాయెల్ చర్యలను ర్యాలీలో ఖండించారు.తక్షణమే యుద్ధాన్ని ఆపివేయాలనీ, గాజాలో ఆహార పదార్థాలు, మందులు, మానవతా సాయాన్ని పునరుద్ధరించాలనీ ఈ ప్రదర్శన డిమాండ్ చేసింది.ఈ ర్యాలీలో ప్రైవేట్ స్కూళ్ళు,కాలేజీల నాయకులు మువ్వా శ్రీనివాసరావు,కాంతారావు, వీరారెడ్డి, శేషగిరి,మతీన్, రవిమారుత్,రమణారావు,ప్రసాద్,వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు. ఈ ర్యాలీలో ఐఎంఏ అధ్యక్షులు కంబంపాటి నారాయణ రావు, జి.వి. జగదీష్,రవీందర్,నాగమణి, గోపీనాథ్,రహానా,కృష్ణరావు,భారవి లు పాల్గొన్నారు.లాయర్లు జక్కంపూడి నాగేశ్వర రావు,తిరుమల రావు,శేషగిరి,విప్లవ కుమార్ మొదలగు పాల్గొన్నారు. ఈ ర్యాలీని ఉద్దేశించి సిపిఐ కేంద్ర నాయకులు అజీజ్ పాషాగారు,జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఎం పార్టీ నున్నా నాగేశ్వర రావు డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్,కాంగ్రెస్ పార్టీ మొక్కా శేఖర్ గౌడ్,బి.ఆర్.ఎస్ పార్టీ పట్టణ కార్యదర్శి పి.నాగరాజు, గ్రంథాలయ మాజీ చైర్మన్ ఖమర్, మాస్ లైన్ రాష్ట్రనాయకులు పోటు రంగారావు, జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు,న్యూ డెమోక్రసీ రాష్ట్రనాయకులు ఆవునూరి మధు, జిల్లా కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్, జమాతే ఇస్లాం జిల్లా అధ్యక్షులు జైనూల్ పాషగారు,మహ్మద్ ఇలియాస్,కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ హుస్సేన్ ఇంకా అనేక మంది ప్రసంగించారు.ఈ ర్యాలీ నిర్వహణలో విద్యార్థి సంఘ నాయకులు రామకృష్ణ,వెంకటేష్, ప్రవీణ్,మస్తాన్లు యువజన సంఘాల నాయకులు బషీర్,శివరామ కృష్ణ,పుల్లయ్య, రాకేష్ మహిళా సంఘాల నాయకులు బండి పద్మ, పోటు కళావతి,ఝాన్సీ, లక్ష్మి పౌర హక్కుల సంఘ రాష్ట్ర అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్,జర్నలిస్ట్ నాయకులు ఏనుగు వెంకటేశ్వర్లు, ఆది నారాయణ,ఖదీర్, జాలాలుద్దీన్,చిర్రా రవి సంఘీభావ కమిటీ సభ్యులు కాకి భాస్కర్,విజయ్, బండారు రమేష్,ప్రసేన్, సీతారాం లు పాల్గొన్నారు.

# ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డికి నెల నెలా వెన్నెల బృందం కృతజ్ఞతాభివందనాలు

- రెండు తెలుగు రాష్ట్రాల నుంచి నాటకోత్సవాలకు హాజరయ్యే 180మంది కళాకారుల బృందానికి ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పించడం పట్ల హర్షం
- భక్త రామదాసు కళా క్షేత్రం లో ప్రేక్షకులకు స్నాక్స్, టీ సదుపాయం ఏర్పాటుపై ధన్యవాదాలు
- పేరులోనే కాదు చేత ద్వారా చేతి ద్వారా సహాయం తన సహజ లక్షణంగా మలుచుకున్న మారాజు అంటూ కృతజ్ఞతాసుమాలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక కళల గుమ్మం మన ఖమ్మం లో గురువారం నుండి నాలుగు రోజుల పాటు అటు విశాఖపట్నం నుండి ఇటు కరీంనగర్ వరకు 150 మంది కళాకారులు మన ఖమ్మం లో నెల నెలా వెన్నెల ఆధ్వర్యంలో జరిగే ఉభయ తెలుగు రాష్ట్రాల నాటకోత్సవాలకు 150 మంది కళాకారులు, 30 మంది టెక్నీషియన్స్ మన ఖమ్మంలో ప్రేక్షకులకు కనుల విందు చేసేందుకు హాజరవుతున్నారని ఈ కళాకారులందరికీ మన ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి వసతి మరియు భోజన సౌకర్యం కల్పిస్తూ అలాగే ఈ నాలుగు రోజులపాటు భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగే నాటికల పోటీలకు హాజరవుతున్న ప్రేక్షక దేవుళ్లకు ప్రతిరోజూ స్నాక్స్ మరియు టి అందిస్తూ తమ విశాల హృదయాన్ని చాటుకున్న రామ సహాయం రఘురాం రెడ్డి కి నెల నెలా వెన్నెల నిర్వాహక కమిటీ కృతజ్ఞతలు తెలిపింది. అన్నా బత్తుల సుబ్రహ్మణ్య కుమార్,మోటమర్రి జగన్మోహన్రావు, కే దేవేంద్ర, డాక్టర్ నాగబత్తిని రవి,డాక్టర్ వేల్పుల విజేత, నామ లక్ష్మీనారాయణ,వేముల సదానంద్ లు ఒక ప్రకటనలో హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రతిరోజు ఆరు గంటల నుండి ప్రారంభమయ్యే ఈ నాటిక పోటీలకు ప్రేక్షకులు ,కళాకారులు,కళా పోషకులు, కళాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఒక ప్రకటనలో తెలియజేశారు.

## కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన గౌస్ ఉద్దీన్



**కారేపల్లి, ఆగస్టు 8, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం టిఆర్ఎస్ పార్టీ జిల్లా మైనార్టీ నాయకులు ఎస్కె గౌసుద్దీన్ గురువారం టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కలవకుంట్ల తారక రామారావును హైదరాబాద్ తెలంగాణ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గౌసుద్దీన్ ను కేటీఆర్ అభినందించారు. పార్టీ కోసం వైరా నియోజకవర్గంలో పాటు సింగరేణి మండలం లో పార్టీ బలోపేతం కోసం ఆర్నిశలు కష్టపడుతున్నారని పార్టీ కోసం పనిచేసిన వారిని టిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు మర్చిపోదని ఏ సమస్య వచ్చినా పార్టీ ఎన్నంటే ఉంటుందని కేటీఆర్ గౌసిద్దీన్ నుకు హామీ ఇచ్చారని అన్నారు. ఈ సందర్భంగా గౌసుద్దీన్ మాట్లాడుతూవైరా నియోజకవర్గ సమస్యలపై వివరించాను, అదేవిధంగా తన కుమార్తె అయిన షేక్ మదీనా కౌసర్ మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ ఫర్ ఉమెన్ మైసమ్మగూడలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ చదువుతున్నది కాలేజీలో మెస్ ఫీజు ను కేటీఆర్ చెల్లిస్తానని హామీ ఇచ్చి లాప్టాప్ ను అందించారు. అందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపానన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేదెలా..

- విద్యుత్ వైర్లు అడ్డు వస్తున్న వైనం..
- పక్కకు జరపాలని బాధితులు వేడుకలు..





**తల్లాడ, ఆగస్టు 7 (ప్రజా జ్యోతి ):** విద్యుత్ వైర్లు ఇంటిపైన వేలాడుతుండటంతో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునేందుకు బాధిత కుటుంబ సభ్యులు వెనకాడుతున్న ఘటన తల్లాడ మండలంలో నెలకొంది. మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన సంఘసాని శిరీష కు ఇందిరమ్మ ఇల్లు మంజూరయింది. ఈ నేపథ్యంలో తమకున్న సొంత భూమిలో ఇంటిని నిర్మించుకునేందుకు సిద్ధమయ్యారు. ఇంటి నిర్మాణంలో భాగంగా పిల్లర్లకు సంబంధించిన ఇనుప కడ్డీ సువ్వలు నిలబెట్టి బేస్ మట్టం వరకు పూర్తి చేశారు. దీంతో పిల్లర్లకు సంబంధించిన ఇనుప కడ్డీ సువ్వలు పైన విద్యుత్ వైర్లు ఉండటంతో వాటికి అంటుకునే ప్రమాదం నెలకొంది. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబ సభ్యులు ఆ ఇంటిని నిర్మించుకునేందుకు వెనకాడుతున్నారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులు విద్యుత్ వైర్లను జరపాలని వేడుకుంటున్నారు.

### గతంలో విద్యుత్ ఘాతంతో కుమారున్ని కోల్పోయాం..

గతంలో మా కుమారుడు విద్యుత్ ఘాతంతోనే మృతి చెందాడని బాధిత కుటుంబ సభ్యులు సంఘసాని మల్లిక తెలిపారు. వేరే గ్రామంలో విద్యుత్ పనులు చేస్తుండగా అకస్మాత్తుగా తన కుమారుడు విద్యుత్ షాక్ తో మృతి చెందాడని గుర్తు చేశారు. ప్రస్తుతం ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిందని, ఆ ఇల్లు నిర్మించుకుందామని పనులు చేస్తుంటే విద్యుత్ వైర్లు అడ్డువస్తున్నాయని పేర్కొన్నారు. విద్యుత్ వైర్లు ఉండటం వల్ల ఇంటి నిర్మాణ పనులను నిలుపుదల చేసినట్లు పేర్కొన్నారు.

### విద్యుత్ అధికారులు దృష్టి సారించాలి..

విద్యుత్ అధికారులు దృష్టి సారించి విద్యుత్ వైర్లను తమ ఇంటి పైనుండి జరపాలని బాధిత కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. విద్యుత్ అధికారులకు ఈ విషయాన్ని తెలియజేశామని పేర్కొన్నారు. విద్యుత్ వైర్లు జరిపే స్థోమత తమ వద్ద లేదని, జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించి విద్యుత్ వైర్లను జరపాలని వారు ముక్తకంఠంతో కోరుకున్నారు.

## ఎస్సీ కాలనీ కరెంటు సమస్యను పరిష్కరించిన ఏ డి ఈ ప్రసాద్ బాబు



**సత్తుపల్లి ఆగస్ట్07(ప్రజా జ్యోతి ).** ఎన్నో సంవత్సరాల నుంచి లో వోల్టేజ్ సమస్యతో, సుమారు 30 ఇండ్లు విద్యుత్ సమస్యతో బాధపడుతూ ఉన్నారు. గమనించిన ట్రాన్స్కో ఏడీఈ భూక్య ప్రసాద్ బాబు మండల పరిధిలోని కాకర్లపల్లి లో గల ఎస్సీ కాలనీ లో లో వోల్టేజ్ తో ఇబ్బంది పడుతుంటే సుమారు రూ...1.50 లక్షల రూపాయలతో ట్రాన్స్ఫార్మర్, విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి భవిష్యత్తులో ఇక ఇబ్బంది లేకుండా, విద్యుత్ అంతరాయం లేకుండా వారు సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న చిన్న వర్షాలకు, గాలి దుమ్ములకు ఆ ఎస్సీ కాలనీ విద్యుత్ అంతరాయం ఏర్పడటం, లోడ్ ఎక్కువ అవుతుండటంతో వాళ్ళు ఎన్నో ఇబ్బందులు పడటం చూసి స్వయంగా నేనే వెళ్లి ఆ గ్రామం కు విద్యుత్ సమస్యను పరిష్కరించానని తెలిపారు. దీనివల్ల ఎప్పటికీ సమస్య రాదని అన్నారు. ఆయన వెంట లైన్ ఇన్స్పెక్టర్ రామారావు, జూనియర్ లైన్మెన్ చంద్రశేఖర్ లు ఉన్నారు.

## అమ్మ పాలు రోగ నిరోధక శక్తిని పెంచుతుంది

- ఏ సి డి పి ఓ రత్తమ్మ



**కల్లూరు ఆగస్టు 07 ప్రజా జ్యోతి:** కల్లూరు మండల పరిధిలోని చంద్రుపట్ల, చెన్నూరు గ్రామపంచాయతీలలో అంగన్వాడి కేంద్రంలలో ఏ సి డి పి ఓ రత్తమ్మ ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ తల్లిపాల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు పట్టించాలని, కాన్పు జరిగిన వెంటనే సాధ్యమైనంత త్వరగా బిడ్డకు పాలు పట్టించాలని, ముర్రుపాలు తాగటం వలన బిడ్డకు వ్యాధిని నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని జీవితాంతం అనారోగ్య సమస్యలు రావని, తెలియజేసి తల్లులకు బాలింతలకు గర్భిణీలకు ఏ సి డి పి ఓ రత్తమ్మ పలు సూచనలు సలహాలను అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ లక్ష్మణరావు, ఉపేందర్, అంగన్వాడి సూపర్ వైజర్ సుజాతా, వెంకటమ్మ, ఏఎన్ఎంలు విజయ కుమారి, కుసుమ,టీచర్ లు జ్యోతి, పద్మ జ్యోతి పుష్ప యశోద ఆయా సావిత్రి, సునీత మరియు మరియు వైద్య, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, గ్రామం ప్రజలు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహా ర్యాలీని జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

- బిఆర్ఎస్ యువజన విభాగం జిల్లా నాయకులు బలుసు మురళీకృష్ణ






**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఈ హింసను వ్యతిరేకిస్తూ,మానవ హక్కుల పరిరక్షణకు మద్దతుగా, ఖమ్మం నగరంలోని పాలస్తీన్ సంఘీభావ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా ర్యాలీ గొప్ప విజయాన్ని సాధించింది.ఈ మహా ర్యాలీలో ఖమ్మం ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం ద్వారా మానవత్వం పట్ల తమ కట్టుబాటును చాటిచెప్పారు. వివిధ వర్గాలకు చెందిన యువత,సామాజిక కార్యకర్తలు,రాజకీయ నేతలు,విద్యార్థులు,ప్రజాప్రతినిధులు పెద్దఎత్తున పాల్గొని పాలస్తీన్ ప్రజల పట్ల తమ సంఘీభావాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంలో, బిఆర్ఎస్ యువజన విభాగం జిల్లా నాయకులు బలుసు మురళీకృష్ణ మాట్లాడుతూ ఈ ర్యాలీని జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక ధన్యవాదాలు. మత, జాతీయ పరమైన వివాదాలు ఎప్పుడూ మానవ జీవితాలను నాశనం చేస్తూ ఉంటాయి.ఈ సమయంలో మానవతా విలువలు మనం నిలబెట్టుకోవాలి. పాలస్తీన్‌లో జరుగుతున్న హింసకు ప్రపంచం దృష్టి వెళ్లేలా, ఖమ్మం నుండి మనం న్యాయబద్ధమైన సంకేతాన్ని పంపించాం. ఇదే నిజమైన మానవతా పోరాటం.అని అన్నారు.రెండేండ్ల బాలలు నుంచి వృద్ధుల దాకా ప్రాణాలు కోల్పోతున్న దారుణ పరిస్థితుల్లో, మౌనంగా ఉండడం తప్పు అని, ప్రతి ఒక్కరూ మానవతా విలువలకు గొంతు కలిపే సమయంలో ఇది అని ఆయన పిలుపునిచ్చారు.మహా ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.మీ ప్రతి అడుగు మానవతా విలువల కోసం వేసిన దశలుగా గుర్తుంచుకోబడుతుంది.

# గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందించి చట్ట బద్ధంగా రక్షణ కల్పించాలి

## సి.పి.యం.పార్టీ కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

స్థానిక గ్రామీణ వైద్యులపై రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న టీజీఎంసీ దాడులను ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలి. గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు ఖమ్మం రూరల్ మండలం మారెమ్మ గుడి వద్ద ఉన్న దుశ్యంత్ రెడ్డి ఫంక్షన్ హాలు నందు గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు , రాష్ట్ర ఉపాధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జనరల్ బాడీ సమావేశము నిర్వహించారు . ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం జిల్లా సి.పి.యం. పార్టీ కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ,ఖమ్మం నగర బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షులు ,జిల్లా నాయకులు పగడాల నాగరాజు , స్పర్శ సామాజిక అధ్యయన వేదిక అధ్యక్షులు & తెలంగాణ ఉద్యమనేత కాకి భాస్కర్ , ప్రముఖ సీనియర్ అడ్వకేట్ , తెలంగాణ ఉద్యమనేత మేకల సుగుణారావు ఐ.యన్.టి.యు.సి. వర్కింగ్ ప్రసి



డెంట్ యం.డి. వై.పాషా లు పాల్గొన్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యో నారాయణ అంటూ గ్రామీణ వైద్యులు పేదలకు సేవలు అందిస్తూ వారి మనలను పొందుతూ వస్తుంటే గ్రామీణ వైద్యులపై టి.జి.యం.సి దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు . ఎవరో ఒకరు ఇద్దరు చేసిన తప్పులకు గ్రామీణ వైద్యులు అందరూ ఆ నిందను మోస్తున్నారని దీనిపై దృష్టి చారించి సమగ్ర విచారణ జరిపించి అసలైన నికాసైనా గ్రామీణ వైద్యులకు న్యాయం జరిగేలా చూడాలని అన్నారు . నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా ఆరోగ్యాన్ని కాపాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాటుపడుతున్న గ్రామీణ వైద్యులపై టీజీఎంసీ చేస్తున్న దాడులను ఖండించాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు , రాష్ట్ర ఉపాధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు , కార్య నిర్వహణ సభ్యుడు అనంతారపు వెంకటాచారి లు పిలుపునిచ్చారు .వైద్యాన్ని ప్రజల దగ్గరకు తీసుకువెళ్లి , ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు, సూచనలు చేసి ఫస్ట్ ఎయిడ్ పరీక్షలు నిర్వహించి వారికి వెన్నుదన్నుగా , అండగా ఉంటున్న గ్రామీణ వైద్యులు నేడు సమాజానికి ఎంతో అవసరం అన్నారు . అందుకే దేశంలో అన్ని ఉద్యమాలు వచ్చాయి కానీ వైద్య ఉద్యమం రాకపోవడానికి కారణం గ్రామీణ వైద్యులే . ఉమ్మడి జిల్లా నుండి వచ్చిన గ్రామీణ వైద్యులకు సీజనల్ వ్యాధులపై ప్రత్యేక అవగాహనను తెలియజేశారు.గ్రామీణ వైద్యులకు గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇచ్చిన జీవో 429,428, 1273 లను పునరుద్ధరించాలని , గ్రామీణ వైద్యులకు పారామెడికల్ శిక్షణను ఇప్పించి చట్ట బద్ధత కల్పించాలని వారు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు .అదేవిధంగా గ్రామీణ వైద్యులపై టిజిఎంసి దాడులను ఖండిస్తూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తీర్మానం చేశారు . ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ మణికుమార్ ,ఎన్ సుదర్శన్ , జి వెంకటరామయ్య , కార్యదర్శి ఇంటూరి నాగరాజు , ప్రచార కార్యదర్శి బి కృష్ణమూర్తి , సహాయ కార్యదర్శులు చంద్రారెడ్డి , టి రాము , కె రాములు ,యల్.శ్రీనివాసరావు , జి.వెంకటేశ్వర్లు ,దాసరి శ్రీనివాసరావు ,షేక్ హుస్సేన్ మియా , రాయల శ్రీనివాసరావు ,ఎండి మహమ్మద్ ,సత్యం తదితరులు పాల్గొన్నారు .

# జీళ్ళచెరువు బీసీ కాలనీలో ఘనంగా ముత్యాలమ్మ బోనాల జాతర

- 21 రకాలతో మహాభిషేకం చేసిన భక్తులు



**కూసుమంచి ఆర్సీ ఆగస్టు 7 ప్రజా జ్యోతి :** కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలోని బీసీ కాలనీలో గురువారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య ఆధ్వర్యంలో వైభవంగా ముత్యాలమ్మ పండుగ జరిగింది. భక్తులందరూ జలబిందేలతో ముత్యాలమ్మ అమ్మవారికి జలాభిషేకంతో పాటు పాలు, పెరుగు, నెయ్యి,తేనే, కొబ్బరి, చెక్కర లాంటి 21 రకాల ఐటేమ్స్ తో ప్రత్యేకంగా అభిషేకం చేశారు. అనంతరం బోనాలతో గ్రామంలో ప్రదర్శనగా ముత్యాలమ్మ దేవాలయంకు చేరుకుని అమ్మవారికి బోనాలను సమర్పించారు. పెంద్ర అంజయ్య, ఎల్లమ్మ దంపతులు పట్టువస్త్రాలను అమ్మవారికి అందజేశారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ గ్రామ ప్రజలందర్ని ముత్యాలమ్మ అమ్మవారు చల్లగా చూడాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఆ ముత్యాలమ్మ ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో పెంద్ర ప్రసాద్, ఎర్రయ్య, వెంకన్న, వీరబాబు, హరీష్, రమేష్, ఉపేందర్, వెంకటేశ్వర్లు, నరేష్, చంటీ, రిక్కి, తరుణ్, గురువులు తదితరులు పాల్గొన్నారు.

# జీళ్ళచెరువులో 1000 పైగా మొక్కలను ప్లాంటేషన్ చేస్తున్నాం

- కూసుమంచి ఎంపీడీవో రామచంద్రరావు



**పాలేరు ఆర్సీ ఆగస్టు 07 ప్రజా జ్యోతి:** కూసుమంచి మండలంలోని జీళ్ళచెరువు పంచాయతీ గోపాలరావు పేట నుంచి కూసుమంచి వరకు ప్రధాన రహదారి వెంట 1000 పైగా మొక్కలను నాటేందుకు ప్లాన్ చేస్తున్నామని కూసుమంచి ఎంపీడీవో రామచంద్రరావు తెలిపారు. గురువారం జీళ్ళచెరువు గ్రామంలో ప్లాంటేషన్ కోసం మొక్కలను నాటేందుకు ఈజీఎస్ కూలీలు గుంతలను తీస్తుండగా ఎంపీడీవో రామచంద్రరావు, ఈసీ కరుణ, ఏపీఓ అప్పారావు, కార్యదర్శి రాజేష్, టీఏ నరేష్ పరిశీలించారు. కూలీలతోబు మాట్లాడారు. సిస్టమాటిక్ గా గుంతలు తీయాలని సూచించారు. ప్రతి గుంతకు మొక్కను ఏర్పటు చేయాలని, 1000 మొక్కలను పరిష్కరించాలని కోరారు. అతి త్వరలో రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా మొక్కలను నాటే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు సహకరించాలని కోరారు.

# మోటార్ సైకిల్ ను ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

- ఇరిగేషన్ ఉద్యోగి అక్కడిక్కడే మృతి
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**పాలేరు ఆర్సీ ఆగస్టు 7 ప్రజా జ్యోతి:** ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరు రిజర్వాయర్ ఎన్ఎస్పీ కెనాల బ్రిడ్జిపై గురువారం సాయంత్రం రోడ్డు ప్రమాదం జరిగింది. ఉద్యోగం చేసుకుని తిరిగి ఇంటికి వెళ్తున్న సమయంలో మోటార్ సైకిల్ పై వెళ్తుండగా ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. దీంతో ఉద్యోగి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన పాలేరు జలాశ



యం ఆవుట్ పాల్ బ్రిడ్జి మీద జరిగింది. కూసుమంచి ఎస్ఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా, చిలుకూరు మండలం చెన్నూరు గూడెం గ్రామానికి చెందిన బండ్ల అనిల్ నాయుడు ఇరిగేషన్ శాఖలో వర్క్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్నాడు. గురువారం రోజంతా ఎన్ఎస్పీ కెనాల్ పై విధులు నిర్వహించిన అనిల్ నాయుడు సాయంత్రం తిరిగి ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యలోని పాలేరు జలాశయం అవుట్ ఫాల్ గేట్ల వద్ద వెనుక నుంచి వస్తున్న మధిర డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు బలంగా ఢీకొట్టింది. దీంతో అనిల్ నాయుడు తీవ్రంగా గాయపడి అక్కడిక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న కూసుమంచి ఎస్ఐ నాగరాజు సంఘటన స్థలానికి చేరుకుని స్థానికులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తండ్రి హుస్సెన్ ఫిర్యాదు మేరకు ఎస్ఐ నాగరాజు కేసు నమోదు, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వాసుపత్రి లోని శవపరీక్షా కేంద్రానికి తరలించారు.

# అంగన్ వాడి విద్యార్థులకు

## రేగళ్ల శ్రీనివాసరావు కూల్ వాటర్ క్యాన్ అందజేత



**తల్లాడ, ఆగస్టు 7 (ప్రజా జ్యోతి న్యూస్) :** తల్లాడ మండలంలోని మల్లవరం గ్రామానికి చెందిన అంగన్ వాడి కేంద్రంలో చిన్నారులకు గురువారం కూల్ వాటర్ క్యాన్ వితరణగా అందించారు. మల్లవరం గ్రామపంచాయతీ పరిధిలోని గంగదేవిపాడు గ్రామానికి చెందిన రిపోర్టర్ రేగళ్ల శ్రీనివాసరావు ఈ కూల్ వాటర్ క్యాన్ ను వితరణగా అందించారు. దీనిని తల్లాడ ఎంపీడీవో సురేష్ బాబు, ఐసిడిఎస్ అధికారుల చేతుల మీదుగా అందించారు. అనంతరం రేగళ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ చిన్నపిల్లలకు చల్లని తాగునీరు అందించేందుకు క్యాన్ ను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భూక్య అంజి, ఇనపనూరి విశ్వేశ్వరరావు, నారపోగు ప్రసాదు, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మా కూలి ధరలు పెంచండి: ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ సిఐటియు



**సత్తుపల్లి ఆగస్టు07(ప్రజా జ్యోతి).** వేంసూరు మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలో గల కిరాణం, సిమెంట్ మరియు ఐరన్ వ్యాపార సముదాయాలకు వచ్చే వస్తువుల మూటలను లారీల,ఆటోల నుండి దిగుమతి మరియు ఎగుమతి చేసే సీఐటీయూ అనుబంధ ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ సభ్యులు ఆయా వ్యాపార సంస్థల యాజమాన్యా సంఘాల నేతలైన దోసపాటి ఆంజనేయులు, ముచ్చనపల్లి వీరభద్రరావు లకు,వ్యాపారులకు తమ కూలీ ధరలు పెంచాలని గురువారం సాయంత్రం నోటీసులు ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్,ఆల్ హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పర్స అప్పారావు లు మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాలకు ఓ సారి కూలీ ధరలను యజమానులు కార్మికులు కలసి చర్చల ద్వారా సామరస్యంగా పెంచుకుంటామని, ఇప్పటికీ ధరలను పెంచి రెండు సంవత్సరాలు పూర్తయి వారం రోజులు గడిచిందని, గతంలో ఇస్తున్న కూలీ ధరలకన్నా 50 శాతం పెంచాలని కోరుతూ యజమానులకు ఇచ్చిన నోటీసులలో పేర్కొన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో: గజ్జెల్లి సత్యనారా యణ,కనపర్తి కృష్ణ, ఈడా రామారావు,దారా నాగరాజు,పూరేటి సాయి,కనమాల దిలీప్, పూరేటి రవితేజ,పూరేటి శ్రీను, ముత్తయ్య,పూరేటి నాగేశ్వరరావు,గోపి,రాంబాబు, కనమాల నాగరాజు,జోజీ,నడ్డి ప్రసాద్,వేమవరపు శ్రీను,రావూరి రమేష్,దారా వీరయ్య,గజ్జెల్లి వెంకటేశ్వరరావు,గోదా పాపారావు,గుంట్రూ బజారు, వేము రమేష్ తదితరులు ఉన్నారు.

# యూటీ పనులను పరిశీలించిన ఇరిగేషన్ శాఖ సీఈ,ఎస్ఈ



**పాలేరు ఆర్సీ ఆగస్టు07 ప్రజా జ్యోతి:** కూసుమంచి మండలం పాలేరు సాగర్ ఎడమ కాలువ వద్ద రూ .14 కోట్లతో నిర్మిస్తున్న య్యూటీ (అండర్ టన్నెల్) పనులను గురువారం ఇరిగేషన్ శాఖ సీఈ.రమేష్ బాబు, ,ఎస్ఈ మంగళపూడి వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ఆదేశాల మేరకు యుద్ధ ప్రాతిపదికన పనులను గుత్తేదారు గోపాలరావు మూడు షిఫ్ట్లో పగలు, రాత్రి తేడా లేకుండా పనులను నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేశారని మిగిలిన చిన్న చిన్న పనులను త్వరగా పూర్తి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.